

# గీతాంజలి మళ్లీ వచ్చింది

డ్యూయల్ రోల్‌లో వచ్చిన హారర్ కామెడీ 'గీతాంజలి' మంచి విజయం సాధించడంతో పదేళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమాని తెరకెక్కించారు. ఏప్రిల్ 11న ఈ సినిమా థియేటర్లలో రిలీజై మంచి విజయం సాధించింది. ఈ సినిమా అంజలికి 50వ సినిమా కావడం గమనార్హం. ఈ సినిమాలో శ్రీనివాసరెడ్డి, షకలక శంకర్, సత్యం రాజేష్, అలీ, సత్య, రాహుల్ మహాదేవ్, సునీల్, రవిశంకర్, రవికృష్ణ ముఖ్య పాత్రలు పోషించారు. హారర్‌తో పాటు ఫుల్ కామెడీతో గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమా ప్రేక్షకులని థియేటర్స్‌లో మెప్పించింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోకి రాబోతుంది. గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమా ఆహా ఓటీటీలో మే 8 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్టు ప్రకటించారు. థియేటర్స్‌లో ఈ సినిమా మిస్ అయినవాళ్లు ఉంటే ఆహా ఓటీటీలో చూసేయండి. గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమా భయపడుతూ, నవ్వుతూ చూసుకోవచ్చు.



# దక్ష నగార్కర్‌కు డబుల్ సర్జరీ

ముంబై భామ దక్ష నగార్కర్ తెలుగులో సినిమాలు చేస్తుంది. వరుస ఆఫర్స్ కోసం ఎదురుచూస్తూ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా హాట్ హాట్ ఫోటోలు షేర్ చేస్తూ యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా దక్ష నగార్కర్ షేర్ చేసిన పోస్ట్ వైరల్ గా మారింది. "గత కొన్ని రోజులుగా నేను స్ట్రెచర్‌పై తెలియని వ్యక్తులతో సర్జరీ గదిలో ఉండటం చాలా కష్టంగా అనిపించింది. నాకు రెండు సార్లు వెన్నెముకపై అనస్థీషియా ఇచ్చారు. దాని నుంచి కోలుకోవడం చాలా కష్టంగా ఉంది. నా ఎమోషన్స్ అన్ని కంట్రోల్ చేసుకోడానికి ప్రయత్నించాను. నన్ను ప్రేమించే వ్యక్తులు నాకు సపోర్ట్ గా నిలిచారు. ఇలాంటి సమయంలో మనిషిని ఎలా ప్రేమించాలో చూపించారు. ప్రేమ, కేరింగ్ కి కనిపించని గాయాలను నయం చేసే శక్తి ఉంది. ఇలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదు. దయచేసి మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి. నేను సంతోషకరమైన విషయాలనే పోస్ట్ చేస్తున్నాను, ఎందుకంటే మీరు బాధపడకూడదు కాబట్టి" అని తెలిపింది. దీంతో దక్ష నగార్కర్ కి ఏదో సర్జరీ అయిందని, ప్రస్తుతం ఇంకా హాస్పిటల్ లోనే ఉండి ట్రీట్మెంట్ తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. సర్జరీ అయిందని చెప్పింది కానీ ఏ సర్జరీ అయింది, అసలు ఏమైంది అనేది దక్ష నగార్కర్ తెలపలేదు.

# ఎన్టీఆర్ డబుల్ రోల్..

ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నారు. బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాల షూటింగ్స్ లో పాల్గొంటున్నారు. దేవర, వార్ 2 సినిమాలు రెండూ కూడా ఒకేసారి జరుగుతున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ముంబైకి వెళ్లి రెండు వారాలుగా అక్కడ వార్ 2 షూట్ లో పాల్గొంటున్నాడు. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పై సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారని సమాచారం. అయితే దేవర షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతుంది. ఆల్రెడీ దేవర పార్ట్ 1 సినిమాని అక్టోబర్ లో రిలీజ్ చేస్తామని ప్రకటించారు. దీంతో ఎన్టీఆర్ వార్ 2 షూటింగ్ లో ఉన్నా ఎన్టీఆర్ లేని సీన్స్ ని చిత్రీకరిస్తున్నారు. ప్రస్తుతం దేవర సినిమా షూటింగ్ వైజాగ్ లో జరుగుతుంది. సైఫ్ అలీఖాన్ తో పాటు వేరే ఆర్టిస్టుల కాంబినేషన్ లో ఉన్న సీన్స్ ని చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. దేవర సినిమా కథ ఎక్కువగా సముద్ర తీరాల్లో జరిగే కథ అని గతంలో చెప్పారు కొరటాల. దీంతో మూవీ షూట్ కూడా ఎక్కువగా సముద్ర తీరాల్లోనే చేస్తున్నారు. ఇప్పటివరకు గోవా, గోకర్ణలో షూట్ చేయగా ఇప్పుడు వైజాగ్ లో షూట్ చేస్తున్నారు. త్వరలో అక్కడ వార్ 2 అవ్వగానే ఎన్టీఆర్ ఇక్కడికి వచ్చి దేవర షూట్ లో జాయిన్ అవ్వనున్నారు.






# టీ 20 వరల్డ్ కప్‌కు ఉగ్రవాదుల ముప్పు!

టీ20 వరల్డ్ కప్ కు అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనుండగా.. ఈ మ్యాచ్ లకు పాకిస్థాన్ నుంచి టెర్రరిస్టులు హెచ్చరికలు జారీ చేసినట్లు వెస్టిండీస్ క్రికెట్ బోర్డు, ఐసీసీ తెలిపింది. అయితే భద్రత పరంగా చాలా కఠినంగా వ్యవహరించనున్నట్లు కరేబీయన్ దీవుల్లోని క్రికెట్ బోర్డులు చెబుతున్నాయి. ఐఎస్ అనే ఉగ్రవాద సంస్థ తీవ్ర వాద కార్యకలాపాలు పెంచడానికి ఇప్పటికే సన్నద్ధమయినట్లు ప్రచారం జరుగుతోంది. క్రీడా పోటీలు ఎక్కడ జరిగితే అక్కడ టెర్రర్ ఎటాక్ చేసేందుకు ఐఎస్ ప్రేరేపిత ఉగ్రవాదులు రెడీగా ఉన్నారని ఐఎస్ మీడియా లీకులు ఇస్తోంది. ఉగ్రవాదుల నుంచి మేసేజ్ వచ్చిందని ఆ సందేశంలో టీ 20 వరల్డ్ కప్ లో దాడులు చేస్తామని చెప్పారని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు సీఈవో జానీ గ్రేవ్స్ తెలిపారు. అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ట్రినిడాడ్ అండ్ టిబాగో ప్రధానమంత్రి క్లేత్ రౌలీ ఇప్పటికే ఆ దేశ సెక్యూరిటీ ఏజెన్సీలతో సమావేశమయ్యారు. క్రికెట్ మ్యాచ్ లు జరిగే ప్రదేశాల్లో సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన భద్రత చర్యల గురించి చర్చించారు. ముఖ్యమైన సిటీలు, గ్రౌండ్స్, హోటల్స్ లాంటి ప్రదేశాల్లో భద్రత పెంచాలని సూచించారు. అయితే పాకిస్థాన్ నుంచి ఈ హెచ్చరికలు రావడంతో 2025 లో అక్కడ నిర్వహించాల్సిన చాంపియన్స్ ట్రోపీపై నీలినీడలు కమ్ముకున్నాయి. టీ 20 వరల్డ్ కప్ జూన్ 2 నుంచి ప్రారంభం కానుండగా 20 జట్లు పాల్గొననున్నాయి. నాలుగు గ్రూపులుగా విభజించిన ఈ సిరీస్ లో ఇండియా, పాకిస్థాన్, అమెరికా, కెనడా, ఐర్లాండ్ ఒక గ్రూపులో ఉన్నాయి. 9 జూన్ న ఇండియా, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అమెరికాలోని నాసు కౌంటీ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఇప్పటికే ఈ మ్యాచ్ టికెట్ల కోసం ఎంతో మంది ఆసక్తి కనబరుస్తుండగా.. అమెరికాలో మొదటి సారి ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది.

# పాక్ ప్లేయర్లకు ఒక్కొరికి లక్ష డాలర్ల ప్రైజ్ మనీ..

**రాబోయే టీ 20 వరల్డ్ కప్ గెలిస్తే పాకిస్థాన్ టీంలోని ఒక్కో ప్లేయర్ కు లక్ష డాలర్ల ప్రైజ్ మనీ ఇస్తామని పీసీబీ చైర్మన్ మోసిన్ నఖ్వి ప్రకటించారు. 2009 లో టీ 20 వరల్డ్ కప్ గెలిచిన పాక్ ఇప్పటి వరకు మళ్లీ ఆ టైటిల్ ను అందుకోలేకపోయింది. దీంతో ఈసారి ఎలాగైన పాక్ ను గెలిపించాలని ఆ దేశ క్రికెటర్లకు ఆర్మీ ట్రైనింగ్ కూడా ఇప్పించారు.**



వన్డే వరల్డ్ కప్ లో దారుణమైన ప్రదర్శనతో కనీసం సెమీఫైనల్ కూడా చేరుకోలేకపోయింది పాక్ టీం. దీంతో పాక్ మాజీ క్రికెటర్లు, అభిమానులు పాక్ క్రికెటర్లపై, పీసీబీపై విమర్శలు చేశారు. పాక్ క్రికెట్ సెలక్షన్ బోర్డు తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లనే పాక్ క్రికెట్ టీం ఓడిపోయిందని తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో చీఫ్ సెలక్టర్ గా ఉన్న ఇంజమామ్ ఉల్ హక్ రాజీనామా చేశారు. అనంతరం పాకిస్థాన్ టీంకు కెప్టెన్ బాబర్ రిజైన్ చేయగా.. కొత్త కెప్టెన్ తో ఆస్ట్రేలియా టూర్ కు పంపించారు. ఆస్ట్రేలియా టూర్ లో కూడా టెస్టుల్లో పాక్ బ్యాటర్లు, బౌలర్లు తీవ్రంగా నిరాశపరిచారు. దీంతో తప్పని పరిస్థితుల్లో మళ్లీ బాబర్ అజంకే కెప్టెన్సీ అప్పగించారు. అయితే పాక్ ప్లేయర్లందరూ స్ట్రాంగ్ గా ఉండేందుకు ఫిట్ నెస్ మెరుగు పడేందుకు ఆర్మీ శిక్షణ ఇప్పించారు. ప్రస్తుతం పాక్ క్రికెట్ కు వైట్ బాల్ కోచ్‌గా గ్యారీ క్రిస్టియన్‌ను నియమించుకున్నారు. ఈయన గతంలో 2011 లో టీం ఇండియా వరల్డ్ కప్ గెలిచిన టీంకు కోచ్ గా ఉన్న విషయం తెలిసిందే. సక్సెస్ ఫుల్ కోచ్ గా ఆయనకు మంచి పేరుంది. ఈ సారి ఎలాగైనా పాక్ టీ 20 వరల్డ్ కప్ విజయం సాధించి పాక్ క్రికెట్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని కోరుకుంటుంది. వరల్డ్ కప్ కు ముందుకు ఇంగ్లాండ్, ఐర్లాండ్ లతో టీ 20 సిరీస్ లు ఆడనుండటం పాక్ కు కలిసొచ్చే అంశం.

# తొమ్మిదో స్థానంలో దోని బ్యాటింగ్ పై హర్బజన్ అసంతృప్తి

పంజాబ్ తో జరిగిన మ్యాచ్ లో మహేంద్ర సింగ్ దోని తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్ కు రావడంపై మాజీ ఇండియా క్రికెటర్ సీఎస్కే ప్లేయర్ హర్భజన్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. 16 వ ఓవర్‌లో మిచెల్ సాంట్నర్ అవుట్ కాగానే బ్యాటింగ్‌కు దోని వస్తాడని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించిన విధంగా శార్దూల్ ఠాకూర్ ను పంపించారు. ఇలా పంపడంపై మాజీ క్రికెటర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. టీం ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో దోని ఇలా ఎందుకు చేస్తున్నాడో అర్థం కావడం లేదు. ఆయన ఏం ఫాస్ట్ బౌలర్ కాడు కదా.. తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్ కు దిగడానికి శార్దూల్ ఠాకూర్ కంటే



బాగా బ్యాటింగ్ చేయగల సమర్థుడు దోని. అయినా ఇలాంటి కఠిన పిచ్‌లపై 9వ స్థానంలో బ్యాటింగ్ చేస్తే అది టీంకు ఎఫెక్ట్ గా మారుతుందని దోనికి తెలియదా.. ఒక వేళ టీం మేనేజ్ మెంట్ గనక ఇలాంటి నిర్ణయం తీసుకుంటే మాత్రం కచ్చితంగా అది సరైనది కాదని నా అభిప్రాయం అని హర్భజన్ సింగ్ నిరాశ వ్యక్తం చేశాడు. చెన్నై కెప్టెన్ దోని బ్యాటింగ్ ఆర్డర్ ను డిసైడ్ చేసే స్థాయిలో లేకున్నా.. దోని ఎప్పుడు రావాలనుకున్న రాగలడు. కానీ మరి తొమ్మిదో ప్లేస్ లో బ్యాటింగ్ కు వస్తే అప్పటికే అంతా జరిగిపోయి ఉంటుంది. పోనీ తొమ్మిదో స్థానంలో వచ్చి ఏమైనా చేశాడంటే హర్షల్ పటేల్ బౌలింగ్‌లో స్లో యార్కర్‌కు మొదటి బంతికే బౌల్డ్ అయి పెవిలియన్ కు చేరాడు. మ్యాచ్ అనంతరం రుత్ రాజ్ మాట్లాడుతూ.. పిచ్ స్లోగా ఉండడంతో నెమ్మదిగా ఆడాల్సి వచ్చింది. ముందుగా 180 నుంచి 200 వరకు చేస్తే చాలనుకున్నాం. కానీ వికెట్లు పడిన కొద్దీ 160–170 చేసినా సరిపోతుందనిపించింది.